جمعية إحياء التراث الإسلامي

مركز الهدايه للتعريف بالإسلام وتوعية الجاليات
فرع محافظة الجهراء

# مختصر سيرة النبي صلى الله عليه وسلم

(باللغة التلغو)

إعداد
خالد أبو صالح

# و فضل أهل بيت النبي صلى الله عليه وسلم

ترجمة وإعداد
ظفر الله بشيرخان الندوي
داعية بالمركز

بالتعاون مع البر والخيرات

( مشروع نصرة النبي ﷺ )

https://teluguislam.net

# సంక్షిప్తమైన ప్రవక్త ముహమ్మద్(స)

# జీవిత చరిత్ర

## మరియు

## ప్రవక్త ముహమ్మద్(స) ఇంటి వారి

## (అహ్లెబైత్) విశిష్టత

ترجمة وإعداد
ظفر الله بن بشير خان الندوي



https://teluguislam.net

Name of The Book : Mukhtasar seratun-
Nabi & Fazaele-Ahle-Baithun-Nabi

Translator By :Zafarullah khan Nadvi

All Rights Reserved:

First Edition :2012

Copies :5000

Published by:

**Hidaya Guidance Center**
Post Box No: 1513
Jahra 01017- Kuwait
**Tel:**24550481-24552655- 24553655
**Fax:**24558953- 24552611



https://teluguislam.net

# సంక్షిప్తమైన ప్రవక్త ముహమ్మద్(స)
# జీవిత చరిత్ర

అనువాదం

జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ



https://teluguislam.net

بسم الله الرحمن الرحيم

**ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) జీవిత చరిత్రను మూడు విభాగాలుగా చేసి తెలుసుకుందాము.**

**మొదటి విభాగం:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పుట్టినప్పటి నుండి ప్రవక్తగా నియుక్తులయ్యేవరకు.

**రెండవ విభాగం:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవకగా బాధ్యతలను ఆరంభించి మదీనాకు వలస పోయేవరకు.

**మూడవ విభాగం:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) మదీనాకు వలసపోయిన తరువాత నుండి చనిపోయేవరకు.

**మొదటి విభాగం:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పుట్టినప్పటి నుండి ప్రవక్తగా నియుక్తులయ్యేవరకు.

- సోమవారము, **రబీవుల్ అవ్వల్, 'అముల్ ఫీల్'** సంఘటన జరిగిన సంవత్సరము ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) జన్మించారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని పాలుపట్టిన తల్లి **'హలీమ సాదియా,** ప్రవక్త గారు **'బనీసఅద్'** తెగవారి పల్లెటూరులో ఐదు సంవత్సరాల వరకు ఉన్నారు. తరువాత హలీమ సాదియా (రదియల్లాహు అన్హు) గారు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని ఆయన తల్లికి తిరిగి అప్పగించారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి వయసు ఆరు సంవత్సరాలు ఉండగా తల్లి చనిపోయారు. తరువాత



https://teluguislam.net

**ఉమ్మే అయ్‌మన్** గారి పెంపకంలో ఉన్నారు. ఆ తరువాత **అబ్దుల్ ముత్తలిబ్** గారి సంరక్షణలోకి వచ్చారు.

- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారికి ఎనిమిది సంవత్సరాలు నిండిన తరువాత తాత **అబ్దుల్ ముత్తలిబ్** గారు కూడా చనిపోయారు. తరువాత బాబాయి **అబూతాలిబ్** గారి సంరక్షణలోకి వచ్చారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తొమ్మిదవ సంవత్సరంలో బాబాయి **అబూ తాలిబ్** తో కలిసి వ్యాపారం కొరకు **సీరియా** దేశానికి ప్రయాణం చేసారు. మరియు కొందరు ఆయన ప్రయాణం **పన్నెండవ సంవత్సరంలో** జరిగిందని అంటారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇరవై అయిదు సంవత్సరాల వయసులో **హజ్రత్ ఖదీజా**(రదియల్లాహు అన్హా) కొరకు వ్యాపారానికై రెండవసారి సీరియా దేశానికి ప్రయాణం చేసారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) సీరియా నుండి తిరిగి వచ్చి **హజ్రత్ ఖదీజా** (రదియల్లాహు అన్హ) గారిని వివాహం చేసుకున్నారు. అప్పుడు ఆయన వయసు ఇరవై అయిదు, మరియు ఖదీజా (రదియల్లాహు అన్హ) గారి వయసు నలభై సంవత్సరాలు.
- దౌర్జన్యాలను అడ్డుకొనుటకు మరియు పీడితులను ఆదుకొనుటకు **''హిల్‌ఫుల్ ఫుజూల్''** పేరుతో ఒక సంఘం



https://teluguislam.net

ఎర్పడినది. దానిలో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) కూడ పాల్గొన్నారు.

- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) కాబతుల్లాహ్ నిర్మాణంలో పాల్గొన్నారు. అప్పట్లో ఆయన వయసు ముప్పై అయిదు సంవత్సరాలు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారికి నలభై సంవత్సరాలు నిండిన వెంటనే ప్రవక్తగా కరుణించబడ్డారు.

**రెండవ విభాగం:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవకగా బాధ్యతలను చేబట్టి మదీనాకు వలస పోయేవారకు.

**దైవప్రవక్తగా మొదటి సంవత్సరంలో జరిగిన సంఘటనలు:**

- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిపై హిరా గుహలో దైవవాణి అవతరించింది అప్పుడు ఆయన వయసు నలభై సంవత్సరాలు
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పై ఖుర్ఆన్ అవతరించింది.
- హజ్రత్ ఖదీజా, హజ్రత్ అబూబకర్, హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ మరియు హజ్రత్ జైద్ బిన్ హారిసా (రదియల్లాహు అన్హుం) గారు ఇస్లాం స్వీకరించారు.
- ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహివసల్లం)మూడు సంవత్సరాల వరకు మక్కాలో రహస్య ప్రచారం చేసారు. అప్పట్లొ సమాజానికి చెందిన మహా వ్యక్తులు ఇస్లాం స్వీకరించారు. వారిలో హజ్రత్ ఉస్మాన్, మరియు జుబైర్, అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్, సుహైబ్



https://teluguislam.net

రూమీ, అమ్మార్ బిన్ యాసిర్, అబూజర్, హజ్రత్ మస్‌వూద్ మరియు ఉస్మాన్ బిన్ మజ్వూన్ (రదియల్లాహు అన్హుం)

**దైవప్రవక్తగా ఐదవ సంవత్సరంలో జరిగిన సంఘటనలు:**

- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అనుచరులు ఎక్కువగా బాధించబడిన కారణంగా **"హబ్‌షా"** దేశానికి 'హిజ్రత్' చేయాలని ప్రవక్త గారు ఆదేశించారు. మూడు నెలల తరువాత వారు హబ్‌షా నుండి తిరిగి వచ్చారు.

**దైవప్రవక్తగా ఆరవ సంవత్సరంలో జరిగిన సంఘటనలు:**

- హజ్రత్ ఉమర్ (రదియల్లాహు అన్హు) మరియు హజ్రత్ హమ్జా (రదియల్లాహు అన్హు) ఇస్లాం ధర్మాన్ని స్వీకరించారు.

**దైవప్రవక్తగా ఏడవ సంవత్సరంలో జరిగిన సంఘటనలు:**

- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ను అబూతాలిబ్, బనూ హాషిమ్, బనూ అబ్దుల్ ముత్తలిబ్‌ను **'షిఅబె అబీ తాలిబ్'** లో సంఘ బహిష్కరణ చేసారు.
- ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) తమ సహచరులను హబ్‌షా దేశానికి హిజ్రత్ చేయవలసిందిగా ఆదేశం ఇచ్చారు. దానిలో ఎనుభై మూడు మంది పురుషులు, పదునెనిమిది మంది స్త్రీలు ఉన్నారు, ఇది **రెండవ సారి జరిగిన హిజ్రత్** ప్రయాణం.

**దైవప్రవక్తగా పదొవ సంవత్సరంలో జరిగిన సంఘటనలు:**

- మక్కా అవిశ్వాసులు ప్రమాణ పత్రం చించిపారేయడం వలన దౌర్జన్యకరమైన ఒడంబడిక అంతంకావడం జరిగింది. మూడు



https://teluguislam.net

సంవత్సరాల తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు ఆయన సహాచరులు **'షిఅబె అబీ తాలిబ్'** నుండి బయటకు వచ్చేసారు.

- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) సతీమణి హజ్రత్ **ఖదీజా**(రదియల్లాహుఅన్హా) మరియు ప్రవక్త బాబాయి **అబూతాలిబ్** గారు మరణించారు.
- తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు తీవ్రమైన కష్టాలను ఎదుర్కోవలసి వచ్చింది.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ధర్మ ప్రచారానికై తాయిఫ్ తెగల వద్దకు పోయారు. అక్కడ ఒక నెలపాటు ఉన్నారు. అక్కడ కూడా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొన్నారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తిరిగి మక్కాకు వచ్చేసారు. మక్కాలో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారికి 'ముత్'యిమ్ బిన్ అది' జామిన్ ఇస్తునట్లు ప్రకటించారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు మక్కాలో ఉన్న తెగల మధ్య మరియు మక్కా బయట ఉన్నవారి మధ్య సందేశ ప్రచారాన్ని ముమ్మరం చేసారు.

దైవప్రవక్తగా పదికొండో సంవత్సరంలో జరిగిన సంఘటనలు:

- 'ఇస్రా వమేరాజ్' (గగనయాత్ర) సంఘటన పదొవ సంవత్సరం జరిగింది అని కొందరి అభిప్రాయం. కాని ఏ నెలలో ఏ రోజున జరిగిందన్న విషయంలో పలు విభేదాలున్నాయి.



https://teluguislam.net

- మదీన పట్టణం నుండి ఆరుగురు ఒక బృందంగా ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి వద్దకు వచ్చారు. వారికి ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ధర్మ ప్రచారం చేసారు. దాని కారణంగా వారందరూ ఇస్లాం స్వీకరించారు. వారి పేర్లు ఇలా ఉన్నాయి: "అబూ ఉమామా అస్అద్ బిన్ జరారహ్, అఫ్ఫ్ బిన్ హారిస్, రాఫే బిన్ మాలిక్, ఖుత్బా బిన్ హదీదా, ఉఖ్బా బిన్ ఆమిర్, సఅద్ బిన్ రబీ" వీరంతా మదీనాలో ధర్మ ప్రచారం కొరకై మొట్టమొదటి బీజాలుగా భావించాలి.

## దైవప్రవక్తగా పన్నెండో సంవత్సరంలో జరిగిన సంఘటనలు:

- **ప్రథమ బైఅతె అఖబా:** దానిలో పన్నెండు మంది వ్యక్తులు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) చేతులపై ప్రమాణం చేసారు. తరువాత మదీనాకు తిరిగి వెళ్ళి పోయి ధర్మ ప్రచారాన్ని చేపట్టారు. వారి చేతులపై కొంత మంది ఇస్లాం ధర్మాన్ని స్వీకరించారు. వారి పేర్లు ఇలా ఉన్నాయి: "అబూ ఉమామా, ఔఫ్ బిన్ హారిస్, రాఫిఅ బిన్ మాలిక్, ఖుత్బా బిన్ ఆమిర్, ఉఖ్బా బిన్ ఆమిర్, ముఆజ్ బిన్ హారిస్, జక్వాన్ బిన్ అబ్దె ఖైస్, ఖాలిద్ బిన్ ముఖ్లిఫ్, ఉబాద బిన్ సామిత్, అబ్బాస్ బిన్ ఉబాద, అబుల్ హైసమ్ బిన్ తైహాన్, ఉబై బిన్ సాయిదా" (రదియల్లాహు అన్హుం).
- సఅద్ బిన్ ఉబాదా, **ఉసైద్ బిన్ హుజైర్** మరియు **బనీ అబ్దుల్ అష్హల్** తెగవారు అందరూ ఇస్లాం స్వీకరించారు.
- అన్సార్ కు చెందిన అన్ని తెగలలో ఇస్లాం విస్తరించింది.



https://teluguislam.net

**దైవప్రవక్తగా పదమూడో సంవత్సరంలో జరిగిన సంఘటనలు:**

- ద్వితీయ భైఅతె ఉఖబా: యస్రిబ్‌కు చెందిన డెబ్భై మందికంటే ఎక్కువగా ఉన్న ఒక బృందం 'అఖబా' లో ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లం) చేతులపై ప్రమాణం (ఇస్లాం స్వీకరించారు.) చేసారు. వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. తరువాత మదీనాకు తిరిగి వెళ్ళారు. అలా అక్కడ ప్రతి ఇంట్లోకి ఇస్లాం ధర్మం విస్తరించింది.

**మూడవ విభాగం:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) మదీనాకు వలసపోయిన తరువాత నుండి చనిపోయేవరకు.

**హిజ్రత్ మొదటి సంవత్సరంలో జరిగిన సంఘటనలు:**

- ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఖుబా చేరుకున్నారు.
- ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) మదీనా చేరుకొని అబూ అయ్యూబ్ అల్ అన్సారీ (రదియల్లాహు అన్హు) వద్ద నివసించారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) మస్జిదే ఖుబాకు పునాది వేసారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)**'మస్జిదే నబవి'**ని నిర్మించారు.
- యూదుల మరియు ముస్లిముల మధ్య ఒప్పందాలు జరిపారు.
- ముహాజిరీన్ మరియు అన్సార్ మధ్యలో సోదరభావాన్ని నెలకొల్పారు.
- అబ్దుల్లాహ్ బిన్ సలామ్ (రదియల్లాహు అన్హు) ఇస్లాం స్వీకరించారు.



https://teluguislam.net

- మదీనా నుండి మహమారి రోగాన్ని తొలిగించడం జరిగింది.
- జిహాద్ కొరకై అనుమతి లభించింది.

## హిజ్రత్ రెండవ సంవత్సరం లో జరిగిన సంఘటనలు:

- గజ్వాతు వద్దాన్, గజ్వా బవాత్ మరియు గజ్వతుల్ అషీరా. ఈ యుద్ధాలలో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు స్వయంగా పాల్గొన్నారు. **ఖురైష్ తెగకు** చెందిన వ్యాపారస్తుల బిడారాన్ని అడ్డుకొనుటకు బయలుదేరారు. కాని అక్కడ యుద్ధం జరగలేదు. ఎందుకంటే? ఆ వ్యాపారస్తుల బిడారము అక్కడి నుండి ముందుగానే వెళ్ళిపోయింది.
- గజ్వతు బదరుల్ ఊలా: ఆ యుద్ధంలో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) కుర్జ్ బిన్ జాబిర్ ను పట్టుకోవాలని బయలుదేరారు. ఎందుకంటే? అతను మదీనా ముస్లిముల ధనాన్ని చాలా వరకు నష్టపరిచాడు. కాని అతను కూడా పారిపోయాడు. యుద్ధం జరగలేదు.
- **సిరియ్యతు అబ్దుల్లాహ్ బిన్ జహష్:** ఆ యుద్ధంలో ముస్లిములకు **''గనీమా'' (యుద్ధం గెలిచిన తరువాత లభించే సామగ్రి)** ధనం చాలా వరకు లభించింది. ఇదే ఇస్లాంలో మొదటి **'గనీమా'** ధనం.
- బైతుల్ ముఖద్దస్ కు బదులుగా కాబతుల్లాహ్ వైపు ఖిబ్లా దిక్కు మార్చడం జరిగింది.
- రమజాన్ ఉపవాసాలు విధి గావించబడ్డాయి. షాబాన్ నెలలో దాని ఆదేశం వచ్చింది.



https://teluguislam.net

- జకాత్ విధి గావించబడింది.
- **గజ్వాతు బద్రుల్ కుబ్రా:** ఇది ఇస్లామియ నిర్ణయాత్మక సంగ్రామం. ఈ యుద్ధంలో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని మరియు అల్లాహ్ దాసులైన మొత్తం మూమినీన్‌లను అల్లాహ్ మహోన్నతమైన సహాయం చేసాడు. ఈ యుద్ధంలో మూడు వందల పదమూడు మంది ప్రవక్త గారి అనుచరులు పాల్గొన్నారు. సీరియా నుండి తిరిగి పోయే ఖురైష్ వర్తక బిడారాన్ని అడ్డుకోవాలనుకున్నారు. కాని, ఖురైష్ తెగవారు ఆ విషయాన్ని తెలుసుకున్నారు. అందుకని వారు వెయ్యి మందికి పైగా సైన్యాన్ని సిద్ధం చేసుకున్నారు. ఇరువురు బదర్ మైదానంలో ఎదురయ్యారు. దానిలో ముస్లిములకు గొప్ప విజయం ప్రాప్తమయ్యింది. ఆ యుద్ధంలో డెభ్భై మంది వరకు చంపబడ్డారు, మరో డెభ్భై మందిని బంధీలుగా పట్టుకున్నారు. మరియు యుద్ధం తరువాత పొందే 'గనీమా' ధనం కూడా చాలా వరకు ముస్లిములకు లంభించింది.
- **గజ్వాతు బనూఖైనఖా:** వారందరు మదీనాకు చెందిన యూదులు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారితో చేసిన ఒప్పందాన్ని ఉల్లంఘించారు. శత్రుత్వాన్ని బహిరంగంగా తెలియజేసారు. ఆ విధంగా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) వారందరిని ముట్టడించారు. చివరికి వారు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి ఆదేశాలకు లొంగిపోయారు.



https://teluguislam.net

- **గజ్వతు సువైఖ్:** ఈ యుద్ధంలో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు అబూ సుఫ్యాన్ మరియు వాడి వెంట ఉన్నవారిని పట్టుకోవాలని బయలుదేరారు. కాని అతను పారిపోయాడు, యుద్ధం జరగలేదు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) హజ్రత్ ఫాతిమా (రదియల్లాహు అన్హా) గారిని, హజ్రత్ అలీ (రదియల్లాహు అన్హు) గారితో వివాహం చేసారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) హజ్రత్ ఆయిషా సిద్దీఖా(రదియల్లాహు అన్హా) గారితో వివాహ జీవితాన్ని ప్రారంభించారు.

## హిజ్రత్ మూడవ సంవత్సరంలో జరిగిన సంఘటనలు:

- **గజ్వతు గత్ఫాన్:** బనీ సాలబా మరియు బనీ మహారిబ్ తెగలకు చెందిన కొంత మంది మదీనాపై యుద్ధానికి కుట్ర పన్నారు. కనుక ఆ విషయాన్ని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం), పసిగట్టి వారిపై యుద్ధం చెయ్యాలనుకున్నారు. అంతలో వారంతా పారిపోయి కొండల్లో తల దాచుకున్నారు.
- **గజ్వతు బహ్రాన్:** బనీ సులైం తెగవారు మదీనాపై యుద్ధానికి కుట్ర పన్నారు. కనుక ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఆ విషయాన్ని తెలుకొని వారిపై యుద్ధం చేయుటకు ప్రయత్నించారు. కాని వారు పారిపోయారు మరియు వారిలో చీలికలు ఏర్పడ్డాయి.
- **గజ్వతు ఉహద్:** ఖురైష్ తెగకు చెందిన పెద్దపెద్ద నాయకులను గౌరవనీయులను బద్ర్ యుద్ధంలో చంపబడినందున వారు



https://teluguislam.net

చాలా బాధకు మరియు అవమానానికి గురికాబడ్డారు. కనుక వారు ఉహద్ యుద్ధంలో ముస్లిములను డెబ్బై మందికు పైగా షహీద్ (వధించారు.) మరియు వారు ఇరవై మూడు మంది మాత్రమే చంపబడ్డారు.

- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ముహం గాయపడింది మరియు రాళ్ళు తగలడం వల్ల ఆయన ముఖము పన్నులు విరిగిపోయాయి. ఆయన ముహం యొక్క చెంపలకు కూడా గాయాలయ్యాయి, మరియు ఆయన హతమై పోయారని వదంతులు వ్యాపించాయి.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి బాబాయి హజ్రత్ హమ్జా (రదియల్లాహు అన్హు) గారు (షహీద్) వధించబడ్డారు.
- **గజ్వతు హమ్రావుల్ అసద్:** మదీనాపై ఖురైష్ తెగవారు తిరిగి ఎక్కడ యుద్ధం చేస్తారోననీ భయంతో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు యుద్ధానికి సిద్ధమయ్యారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు హజ్రత్ ఉమర్ (రదియల్లాహు అన్హు) కూతురు **హజ్రత్ హఫ్సా** (రదియల్లాహు అన్హా ) గారితో వివాహం జరిగింది.
- మధ్యం (సారాయి) నిషేధించబడినది.

**హిజ్రత్ నాల్గవ సంవత్సరంలో జరిగిన సంఘటనలు:**

- **బఅసుర్ రజీఅ:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పది మందితో కూడుకున్న ఒక బృందాన్ని వారిలో నాయకుడిగా ''ఆసిమ్ బిన్ సాబిత్ అన్సారీ (రదియల్లాహు అన్హు)'' గారిని



https://teluguislam.net

నియమించి ధర్మ ప్రచారం కొరకై, మరియు ఖుర్ఆన్ నేర్పుటకై కొన్ని జాతుల వైపుకు పంపించారు. కాని అక్కడి అవిశ్వాసులు వారిని మోసగించి (వధించారు) షహీద్ చేసారు.

- **బఅసుల్ ఖుర్రా:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు డెబ్భై మంది (ఖుర్ఆన్ నేర్పే) గురువులను నజ్ద్ వైపుకు పంపించారు. కాని అక్కడి ప్రజల వారిని మోసగించి, భయంకరం గా వారందరిని కూడా షహీద్ చేసారు.
- **గజ్వతు బనీ నజ్ర్:** వీరు "**బనూ నజ్ర్**" తెగకు చెందిన యూదులు. వారు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారితో చేసిన ఒప్పందాన్ని ఉల్లంఘించారు. మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని హత మార్చుటకు కుట్రలు పన్నారు. తారువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) వారందరిని ముట్టడించారు. మరియు అక్కడి నుండి వారందరిని వెళ్ళగొట్టారు.
- **గజ్వతు జాతిర్ రిఖా:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) "**నజ్ద్**" లో ఉన్న జాతులతో యుద్ధానికి దిగితే, వారంతా తమ మహిళలను సహితం వదలి పారిపోయారు. ఈ ఘటన హిజ్రత్ ఏడవ సంవత్సరంలలో జరిగిందని కొంతమంది అభిప్రాయం.
- భయం కలిగినప్పుడు నమాజు చేసే విధానం ప్రాప్తమయ్యింది. మరియు 'తయమ్ముమ్' ఆదేశం కూడా లభించింది.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఉమ్మే సల్మా (రదియల్లాహు అన్హా) గారిని వివాహం చేసుకున్నారు.



https://teluguislam.net

## హిజ్రత్ ఐదవ సంవత్సరం లో జరిగిన సంఘటనలు:

- **గజ్వతు దౌమతుల్ జన్దల్:** కొంత మంది ఆదివాసీలు దొంగల ముఠాలుగా తయారయ్యి దారిలో వచ్చేపోయేవారిని దోచుకునేవారు. కనుక ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు వారిని పట్టుకునేందుకు వారిపై దాడి చేసారు. కాని వారంతా అక్కడే తమ మొత్తం ధనాన్ని వదిలి పారిపోయారు.
- **గజ్వతు బని ముస్తలిఖ్:** దానిని అల్ "**మరీసీ**" అని కూడా అంటారు. బనూ ముస్తలిఖ్ తెగవారు ముస్లిములకు వ్యతిరేకంగా సైన్యాన్ని తయారు చేసుకున్నారు. కనుక ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)గారు వారితో యుద్ధం చేసారు. తరువాత వారిలో చాలా మంది వరకు చంపబడ్డారు మరియు కొంత మందిని బందీలుగా చేసుకున్నారు, వారిలో కొంత మందిని దాసులుగా కూడా చేసుకున్నారు. మరియు '**గనీమా**' ధనం అధిక సంఖ్యలో లభించింది.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) "**బుర్రత బిన్తె హారిస్**" అనే నాయకురాలితో వివాహం చేసుకున్నారు. ఆమె బంధీలలో ఉన్నవారు. తరువాత ఆమె పేరు "**జువైరియా**" అని మార్చడం జరిగింది. ఈ పెళ్ళి కారణంగా "**బనూ ముస్తలిఖ్**" తెగవారు ఇస్లాం స్వీకరించుటకు దోహదపడింది.
- **గజ్వతు ఖన్దఖ్:** దీనిని "**గజ్వతు అహ్జాబ్**" కూడా అంటారు. ఈ యుద్ధానికి ఖురైష్‌కు చెందిన ముష్రికులు, అరబ్ ముష్రికులు, బనూ నజీర్ యూదులు కలిసి పదివేల మంది సైనికుల సహాయంతో మరియు "**అబూ సుఫ్యాన్**" సైన్యాధి



https://teluguislam.net

పత్యంలో మదీనా పట్టణానికి నామరూపాలు లేకుండా ధ్వంసం చేయాలని సన్నద్ధం అయ్యారు. కాని ముస్లిములు కందకం త్రవ్వుకున్నారు. దానివలన శత్రువులు మదీనాలోని దూసుకు రాలేరు. అలా ఆ కందకం రక్షణగా మారింది. తరువాత వారు మదీనాను పదిహేను రోజుల వరకు చుట్టు ముటట్టారు. కాని లోనికి రాలేకపోయారు. ఆ తరువాత అల్లాహ్ వారిపై భీకరమైన తుఫాను గాలులను పంపాడు. చివరికి వారంతా మదీనా ముట్టడిని వదలి, అక్కడి నుండి కనబడకుండా పారిపోయారు.

- **గజ్వతు బనీ ఖురైజా:** వారు మదీనా యూదులు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) వారివైపు మూడు వేల మందిని వెంట తీసుకొని బయలుదేరారు. ఎందుకంటే? వారు ఒప్పందాన్ని ఉల్లంఘించి "**అహ్జాబ్**" యుద్ధంలో పాల్గొని తమ శత్రుత్వాన్ని బహిర్గతం చేసారు. అందువలన వారిని చుట్టు ముట్టడం జరిగింది. చివరికి వారందరు ముస్లిములకు లొంగిపోయి, సఅద్ బిన్ ముఆజ్ (రదియల్లాహు అన్హు) గారి తీర్పుతో స్త్రీలను పిల్లలను మినహాయించి పురుషులను హతం చెయ్యాలంటూ ముట్టడిని ముగించుకున్నారు.
- **సిరయతు అబ్దుర్ రహ్మాన్ బిన్ అవ్ఫ్: "దౌమతుల్ జున్దల్"** వైపు పోయారు. అక్కడ రాజు గారు ఇస్లాం స్వీకరించారు. దానితో అక్కడి ప్రజలు కూడా అధిక సంఖ్యలో ఇస్లాంను స్వీకరించారు.
- **సిరియతు జైద్ బిన్ హారిసా:** ఖురైష్ వ్యాపార బిడారాన్ని ఎదుర్కొని వారి వద్దనున్న వ్యాపారధనాన్ని స్వాధీనం



https://teluguislam.net

చేసుకున్నారు. మరియు వారిలో అనేక మందిని బంధీలుగా చేసుకున్నారు.

- **సిరియతు సఅద్ బిన్ జైద్: 'ఉకల'** మరియు **'ఉరైనా'** అనే ఇద్దరూ ఇస్లాం ధర్మాన్ని వదలి తిరస్కారులయ్యారు. మరియు వారు ప్రవక్త గారి నిర్వాహకుడిని హతం చేసారు. కనుక ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) వారిద్దరిని శిక్షించాలని సఅద్ బిన్ జైద్ (రదియల్లాహు అన్హు) గారిని ఆదేశించారు.
- దత్తతగా తీసుకున్న బిడ్డలు వారసులు కారనే అదేశం వచ్చింది.
- పరదా (బురఖా'ముసుగు) ఆచారం విధి గావించబడింది.

## హిజ్రత్ ఆరవ సంవత్సరం లో జరిగిన సంఘటనలు:

- **గజ్వతు బనీ లహ్యాన్:** బనూ లహ్యాన్ తెగవారు హజ్రత్ ఆసిమ్ బిన్ సాబిత్ (రదియల్లాహు అన్హు) గారిని కుట్రపన్ని షహీద్ చేసారు. కనుక ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఆ తెగపై దాడికి దిగారు. కాని వారంతా పారిపోయారు.
- **గజ్వతుల్ గాబా:** ఉయైనా బిన్ హసన్ మరియు వారి వర్గంవారు ముస్లిములకు చెందిన ధనంపై దాడిచేసి దోచుకున్నారు. మరియు అనేక మంది ముస్లిములను హత మార్చారు. కనుక ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు వారిపై దాడికి దిగారు. మరియు వారి మధ్యలో భీకరంగా యుద్ధం జరిగింది.
- **గజ్వతు హుదైబియ:** ఇక్కడ యుద్ధం జరగలేదు. కాని ముస్లిముల మరియు ఖురైష్ల మధ్య చర్చలు జరిపి



https://teluguislam.net

ఒప్పందాలను కుదుర్చుకున్నారు. దీనినే **"సులైహ్ హుదైబియ"** అని అంటారు.

- **బైఅతుర్ రిజ్వాన్:** మక్కాలో హజ్రత్ ఉస్మాన్ (రదియల్లాహు అన్హు) గారు చంపబడ్డారనీ వదంతులు వ్యాపించిన కారణంగా, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి అనుచరులు: ఉస్మాన్ (రదియల్లాహు అన్హు) మరణానికి బదులు ప్రతీకారం తీర్చుకునే వరకు చావనైన చస్తామే కాని వెనుకకు తిరిగే ప్రసక్తే లేదని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి చేతులపై శపథం చేసారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఖురైష్ తెగవారు భయపడి హజ్రత్ ఉస్మాన్ (రదియల్లాహు అన్హు) గారిని మరియు ఆయనతో ఉన్నవారందరినీ విడుదల చేసారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఇతర దేశ రాజులకు మరియు చక్రవర్తులకు ఇస్లాం ధర్మాన్ని స్వీకరించాలంటూ లేఖులు వ్రాసారు.

## హిజ్రత్ ఏడవ సంవత్సరంలో జరిగిన సంఘటనలు:

- **గజ్వతు ఖైబర్:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఖైబర్ కోటలన్నిటిని కట్టుదిట్టంగా నిర్బంధించారు. వారంతా ఇస్లాం ధర్మానికి వ్యతిరేకంగా మహా కుట్రలు, కుతంత్రాలు పన్నేవారు. కనుక ముస్లిములు **'ఖైబర్'**ను విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు. మరియు వారి మొత్తం ధనాన్ని **'గనీమహ్'** గా స్వాధీనం చేసుకున్నారు.



https://teluguislam.net

- ఒక యూద జాతికి చెందిన స్త్రీ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని మేక మాంసములో విషం పెట్టి చంపుటకు ప్రయత్నించింది.
- హబ్షా దేశానికి వలస పోయిన ముహాజిర్లు పది సంవత్సరాల తరువాత తిరిగి వచ్చారు.
- ఖైబర్ దగ్గరలో ఉన్న ఫిదక్ అనే కోటను స్వాధీనం చేసుకున్నారు. మరియు అక్కడ నివాసులుగా ఉంటున్న యూదలతో ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు.
- తైమా యూదలతో సూకం (జిజ్‌యా) చెల్లించాలంటూ ఒప్పదం కుదుర్చుకున్నారు.
- **గజ్వతు వాదియల్ ఖురా:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు వారందరిని ఇస్లాం ధర్మాన్ని అంగీకరించాలంటూ విజ్ఞప్తి చేసారు. కాని వారు ఆ విజ్ఞప్తిని తిరస్కరించారు. తరువాత వారి మధ్యన యుద్ధం జరిగింది. మరియు వారి ధనం కూడా **'గనీమహ్'** గా లభించింది.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు జుల్ ఖాయిదా నెలలో 'ఉమ్రతుల్ ఖజా' నెరవేర్చారు.
- ఖాలిద్ బిన్ వలీద్, అమర్ బిన్ ఆస్, ఉస్మాన్ బిన్ అబూ తల్హా ఇస్లాం ధర్మాన్ని స్వీకరించారు.
- బను నజీర్ తెగకు చెందిన నాయకురాలు హజ్రత్ సఫియా బిన్తె హుయ్యీ గారితో ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి వివాహం జరిగింది.



https://teluguislam.net

- హజ్రత్ మైమూన బిన్తె హారిస్ గారితో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి వివాహం జరిగింది. ఇది ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి చివరి వివాహం.

## హిజ్రత్ ఎనిమిదవ సంవత్సరం లో జరిగిన సంఘటనలు:

- **సిరియ మోత్త:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఒక దూత (ఖాసిద్)ను బుస్రా నాయకుడి వైపు పంపితే, రోమ్ దేశస్థులు వారిని హతం చేసారు. కనుక ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు మూడు వేల సైన్యంతో రోమ్ దేశంపై దండయాత్ర చేసారు. అప్పట్లో వారి సైన్యబలం లక్షకు పైగానే ఉంటుంది. తరువాత వారిమధ్య భయంకరమైన పోరు జరిగింది. అనేక మంది చనిపోగా ముగ్గురు సైన్యాధ్యక్షులు కూడా షహీద్ చేయబడ్డారు. వారిలో జైద్ బిన్ హారిసా, జాఫర్ బిన్ అబీ తాలిబ్, అబ్దుల్లాహ్ బిన్ రవాహ. చివరికి ఆ యుద్ధంలో ముస్లిముల సైన్యబలం బలహీనమైనట్లే అని అనుకున్నారు. కానీ అల్లాహ్ కరుణతో మరియు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ తిరిగి సైన్యాన్ని నిలువరించాలని యుద్ధవ్యూహాలు రచించుకొని దాడిని ముమ్మరం చేయగా, వారి మధ్య తిరిగి భీకరమైన యుద్ధం జరిగింది. చివరికి శత్రువులకు చాలా నష్టం జరిగింది. దాని కారణంగానే శత్రువులు తిరిగి తమ ప్రాంతానికి వెళ్ళిపోయారు. మరియు ముస్లిములు కూడా సురక్షితంగా వెనుకకు తగ్గి మదీనాకు తిరిగి వచ్చేసారు.
- **గజ్వాతు ఫత్హెమక్కా:** ఖురైష్ తెగవారు ముస్లిములతో ఇది వరకే చేసుకున్న **"సులే హుదైబియా"**లో జరిగిన ఒప్పంద



https://teluguislam.net

షరతులలో నుండి ఒక షరతును భంగపర్చారు. దాని కారణంగానే ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు పది వేల మంది సైన్య సహకారంతో మక్కాపై దాడిచేసి విజయ ఢంకాను మ్రోగించారు.

- అబూసుఫ్యాన్ బిన్ హర్బ్, కఅబ్ బిన్ జుహైర్ మరియు వారి వర్గంవారు ఇస్లాం ధర్మాన్ని స్వీకరించారు.
- మక్కావాసుల(ముష్రికుల)ను క్షమించడం జరిగింది.
- **గజ్వతు హునైన్:** సఖీఫ్ మరియు హవాజిన్ తెగలపై ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) పన్నెండు వేల మంది సైన్యబలంతో యుద్ధానికి దిగారు. ఎందుకంటే? ఆ తెగలు ముస్లిములతో తలపడేందుకు సర్వ శక్తులను సమకూర్చుకొని హాజరయ్యారు. ఆరంభంలో ముస్లిములపై హఠాత్తుగా దాడి జరిగిన కారణంగానే వారు పన్నిన కుట్రకు అంచనా వేయలేక పోయారు. అందుకని ఘోరమైన పరాజయానికి గురికాబడ్డారు. తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారితో కొంత మంది ముస్లిములు ఉన్నారు. మరియు వారు శత్రువులపై భయంకరమైన దాడి జరిపి, అల్లాహ్ కరుణకటాక్షాలతో వారిపై విజయ ఢంకాను మ్రోగించారు.
- చాలా మంది మక్కావాసులు ఇస్లాం ధర్మాన్ని స్వీకరించారు.
- హవాజిన్ కు చెందిన బృందాలు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) వద్దకు వచ్చారు.



https://teluguislam.net

- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) మదీనాకు తిరుగు ప్రయాణం చేసారు.

## హిజ్రత్ తొమ్మిదవ సంవత్సరంలో జరిగిన సంఘటనలు:

- హజ్జ్ విధి గావించబడింది.
- **సిరియతు అలీ బిన్ అబీ తాలిబ్: "తై"** తెగకు చెందిన ఓ విగ్రహాన్ని- దాని పేరు కల్‌స (కలీసా) విధ్వంస మొనర్చడానికి పంపించడం జరిగింది. తరువాత ఆయన ఆ విగ్రహాన్ని పడగొట్టి దానిని కాల్చివేసారు. ఆ విగ్రహాన్ని ఆరాధించేవారు కూడా అపజయానికి గురికాబడ్డారు. తరువాత వారు వదిలిపెట్టిన సొమ్మును **'గనీమా'** గా స్వాధీనం చేసుకున్నారు.
- అదీ బిన్ హాతిమ్ ఇస్లాం స్వీకరించారు.
- **గజ్వతు తబూక్:** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ముప్పై వేల మంది సైన్యబలంతో **"రోమ్"**పై యుద్ధానికి దిగారు. అప్పట్లో **'రోమా'** వారు అన్ని విధాల యుద్ధ శక్తులను సమకూర్చుకున్న ఒక మహా నైపుణ్యం గల సైన్యం. కనుక వారు ముస్లిముల దేశాలపై దాడి చేయుటకు సీరియా సరిహద్దుల్లో సంచరించడం ప్రారంభించారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు యుద్ధం కొరకై తబూక్ చేరుకున్నారు. ఆ యుద్ధంలో మునాఫిఖ్‌లు మరియు కొంత మంది ముస్లిములు కూడా పాల్గొనలేదు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు యుద్ధం కొరకై అక్కడికి పోతే అక్కడ సైనికులు



https://teluguislam.net

ఎవ్వరు లేరు. చివరికి ఎలాంటి యుద్ధం జరపకుండానే తిరిగి వచ్చేసారు.

- తమీమ్ మరియు సఖీఫ్ బృందాలు వచ్చారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తాయిఫ్ వారికి లేఖను రాసారు. తరువాత తాయిఫ్ లో 'సఖీఫ్' అనే విగ్రహాన్ని కూలద్రోసారు.
- మునాఫిఖీన్ నాయకుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ అబీ సలూల్ చనిపోయాడు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు అబూ బకర్ సిద్దీఖ్ (రదియల్లాహు అన్హు) గారిని ప్రజలతో కలిసి హజ్జ్‌కు పోవాలని ఆజ్ఞాపించారు.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి కూతురు, హజ్రత్ ఉస్మాన్ (రదియల్లాహు అన్హు) గారి భార్యా హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ (రదియల్లాహు అన్హా) గారు మరణించారు.
- **'బరాఅత్'** సూరా అవతరించింది. దానిలో **"ముష్రికులు"** అపవిత్రులు కాబట్టి ఈ యేడాది తరువాత వారు **"మస్జిదె హరమ్"** దరిదాపులకు కూడా రాకూడదనే ఆదేశం అవతరించింది.

## హిజ్రత్ పదో సంవత్సరం లో జరిగిన సంఘటనలు:

- **సిరియతు అలీ బిన్ అబీ తాలిబ్:** ఇస్లాం ప్రచారానికై యమన్ దేశానికి ప్రయాణించారు. కాని అక్కడివారు వారిపై యుద్ధానికి దిగారు. చివరికి వారు పరాజయానికి గురికాబడి ఆ తరువాత ఇస్లాం ధర్మాన్ని స్వీకరించారు. మరియు వారి నాయకులు ఒప్పంద ప్రమాణాలు చేసుకున్నారు.



https://teluguislam.net

- ముఆజ్ బిన్ జబల్ మరియు అబీ మూసా అల్ అష్అరీ (రదియల్లాహు అన్హు) గారిని యమన్ వాసులకు ఇస్లామియ ధర్మశాస్త్రాన్ని బోధించాలని పంపించారు.
- హజ్జతుల్ విదా: ఒక లక్షకు పైగా సహాబాలతో కలిసి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు హజ్జ్ విధిని నెరవేర్చారు. మరియు ఆయన మరణం దగ్గరలోనే ఉన్న విషయాన్ని ఈ ఆయతు (ధర్మాన్ని పరిపూర్ణంగా మరియు అనుగ్రహాన్ని పూర్తిగా) అవతరణ కారణంగా తెలియజేయబడింది.
- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి పుత్రుడు హజ్రత్ ఇబ్రాహీం (రదియల్లాహు అన్హు) గారు మరణించారు.

## హిజ్రత్ పదికొండో సంవత్సరంలో జరిగిన సంఘటనలు:

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అస్వస్థకు గురికాబడినారు. తరువాత మరణించారు. మరియు ఆయనను ఖననం చేసారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు కొరకు నా తల్లిదండ్రులను సమర్పణ చేస్తున్నాను.



https://teluguislam.net

# ప్రవక్త ముహమ్మద్(స) ఇంటి వారి

# (అహ్లెబైత్) విశిష్టత

సంకలనం

జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ



https://teluguislam.net

بسم الله الرحمن الرحيم

**అహ్లెబైత్ అంటే;** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇంటివారు. (ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) సతీమణులు, ఆయన సంతానం (నలుగురు కుమార్తెలు), హజ్రత్ అలీ మరియు ఆయన సంతానం హసన్ మరియు హుసైన్ (రదియల్లాహు అన్హుమా).

అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా తెలియజేశాడు:

إِنَّمَا يُرِيدُ اللَّهُ لِيُذْهِبَ عَنكُمُ الرِّجْسَ أَهْلَ الْبَيْتِ وَيُطَهِّرَكُمْ تَطْهِيرًا.

"ఓ ప్రవక్త ఇంటివారలారా! మీ నుండి (అన్ని రకాల) మాలిన్యాన్ని దూరం చేయాలన్నది, మిమ్మల్ని పూర్తిగా పరిశుద్ధపరచాలన్నది అల్లాహ్ అభిలాష" (సూరతుల్ అహ్జాబ్:33).

ఈ ఆయతు ద్వార మరియు ఖుర్అన్‌లో ఉన్న అనేక ఆయతుల ద్వార కూడా తెలిసేదేమంటే ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి సతీమణులందరూ **'అహ్లెబైత్'** విశిష్ఠ స్థానానికి చెందినవారు. మరియు **హజ్రత్ అలీ, ఫాతిమా, హసన్,** మరియు హుసైన్ వారందరు కూడా **'అహ్లెబైత్'**కి చెందినవారే.

హజ్రత్ ఉమ్మె సల్మా (రదియల్లాహు అన్హా) ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) నా ఇంట్లో ఉండగా:

"ఓ ప్రవక్త ఇంటివారలారా! మీ నుండి (అన్ని రకాల) మాలిన్యాన్ని దూరం చేయాలన్నది,..." అనే ఖుర్ఆన్ ఆయతు అవతరించింది. తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు, ఒక వ్యక్తిని **"అలీ, ఫాతిమా, హసన్, మరియు హుసైన్** (రదియల్లాహు అన్హుమా) వైపు పంపిస్తూ



https://teluguislam.net

ఇలా అన్నారు: 'ఓ అల్లాహ్! వారందరూ **'అహ్లెబైత్'కి** చెందినవారు. అంతలో హజ్రత్ ఉమ్మే సల్మా (రదియల్లాహు అన్హా) ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని: నేను **'అహ్లెబైత్'**కి చెందిన దానిని కానా? అని ప్రశ్నించారు. దానికి ప్రవక్త గారు: 'నీవు నాకు మంచి భార్యవీ, వారు నా **'అహ్లెబైత్'**కి చెందినవారు. ఓ అల్లాహ్! నా **'ఇంటివారలు'** ఎక్కువ హక్కుదారులు, అని అన్నారు.

(అల్ ముస్తద్రక్ అలస్ సహీహైన్ లిల్ హాకిమ్, తఫ్సీర్ సూరతుల్ అహ్జాబ్:3517).

ఒక రోజున ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఉదాయాన్నే బయలుదేరారు, అప్పుడు ఆయన వద్ద ఒక నల్లటి దుప్పటి యున్నది. అంతలో ఆయన వద్దకు హసన్ (రదియల్లాహు అన్హు) వచ్చారు, ఆయనను దుప్పటిలోపలికి తీసుకున్నారు, తరువాత హుసైన్ (రదియల్లాహు అన్హు) వచ్చారు, ఆయననూ లోపలికి తీసుకున్నారు, తరువాత ఫాతిమా (రదియల్లాహు అన్హా) వచ్చారు, ఆమెను లోపలికి తీసుకున్నారు, తరువాత హజ్రత్ అలీ (రదియల్లాహు అన్హు) వచ్చారు ఆయనను కూడా ఆ దుప్పటి లోపలికి తీసుకున్నారు. ఆ తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం): ''ఇంటివారలారా! మీ నుండి (అన్ని రకాల) మాలిన్యాన్ని దూరం చేయాలన్నది, మిమ్మల్ని పూర్తిగా పరిశుద్ధపరచాలన్నది అల్లాహ్ అభిలాష'' అని పఠించారు. (ముస్లిం).



https://teluguislam.net

## హజ్రత్ హసన్ మరియు హుసైన్ (రదియల్లాహు అన్హుమా) పట్ల సహాబాల ప్రేమాభిమానాలు

హజ్రత్ అబూబకర్ (రదియల్లాహు అన్హు), హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రదియల్లాహు అన్హు), హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రదియల్లాహు అన్హు) హజ్రత్ ముఆవియా (రదియల్లాహు అన్హు) మరియు సహాబాలందరూ అహ్లెబైత్ వారిని మరియు హజ్రత్ హసన్ మరియు హుసైన్ (రదియల్లాహు అన్హుమా) వారి పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండేవారు.

ఒక రోజు హజ్రత్ అబూబకర్ (రదియల్లాహు అన్హు) గారు అస్ర్ వేళ నామాజు చేసుకొని వస్తుండగా హజ్రత్ హసన్ (రదియల్లాహు అన్హు)గారు ఇతర స్నేహితులతో ఆడుకుంటుం డగా ఆయనను తమ భుజాలపై ఎత్తుకొని: "నిశ్చయంగా ఇతను ప్రవక్త ముహమ్మద (సల్లల్లాహు అలైహి వ సల్లం) పోలికలో ఉన్నారు. హజ్రత్ అలీ (రదియల్లాహు అన్హు) పోలికలో లేరు" అని అనగా; హజ్రత్ అలీ (రదియల్లాహు అన్హు) గారు నవ్వుకుంటూ ఉన్నారు. (బుఖారీ).

హజ్రత్ అబూబకర్ (రదియల్లాహు అన్హు) గారు హజ్రత్ హసన్ గారిని ఎంతగానో ప్రేమించేవారు, ఆదరించేవారు, గౌరవించేవారు. అలాగే హజ్రత్ హసన్ (రదియల్లాహు అన్హు) గారు కూడా ఆయనను ఎంతగానో ప్రేమించేవారు. మరియు హజ్రత్ హసన్ (రదియల్లాహు అన్హు) గారు తమ పుత్రులలో ఒక పుత్రుని పేరు 'అబూబకర్' అని పెట్టుకున్నారు. (అల్‌బిదాయ వన్‌నిహాయ).

మరియు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్(రదియల్లాహు అన్హు) గారు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) సంతతివారిని అభిమానించేవారు,



https://teluguislam.net

గౌరవించేవారు. తమ సంతానం కంటే ఎక్కువగా అహ్లెబైత్ వారిపై ఖర్చు పెట్టేవారు.ఆయన పుత్రులకంటే ఎక్కువగా హజ్రత్ హసనైన్ (రదియల్లాహు అన్హుమా) గార్లకు బహుమానాలు ఇచ్చేవారు. మరియు ఆయన ఒక సారి సాహాబాల పిల్లలకు దుస్తులను పంచి పెట్టారు. కాని అలాంటివే దుస్తులు హజ్రత్ హసన్ మరియు హుసైన్ (రదియల్లాహు అన్హుమా) గారికి కానుకగా ప్రసాదించుటకు ఆయన మనసు ఒప్పుకోలేదు. అందుచేత ఆయన యమన్ దేశం నుండి ప్రత్యేకంగా దుస్తులు తెప్పించి, వారికి కానుకగా ఇచ్చేవారు. (సియర్ ఏలామున్ నుబలా:3/285).

హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రదియల్లాహు అన్హు) గారు కూడా అహ్లెబైత్‌ను ప్రేమించేవారు మరియు గౌరవించేవారు. కనుక ఉగ్రవాదులు హజ్రత్ ఉస్మాన్ (రదియల్లాహు అన్హు) గారిని ముట్టడించి చంపుటకు ప్రయత్నించి నప్పుడు హజ్రత్ అలీ(రదియల్లాహు అన్హు) గారు అనేక మంది సహాబాలను, తమ పుత్రులను ఆయన రక్షణ కొరకు పంపారు. హజ్రత్ ఉస్మాన్ (రదియల్లాహు అన్హు) గారు ఆ తీవ్రమైన స్థితిని పసిగట్టి హజ్రత్ హసన్ (రదియల్లాహు అన్హు) గారికి ఆ ఉగ్రవాదులు ఎక్కడ నష్టం కలిగిస్తారోననీ హజ్రత్ హసన్(రదియల్లాహు అన్హు)గారిని ఇంటికి వెళ్ళిపోవల సిందిగా అనేక సార్లు కోరారు. కాని హజ్రత్ హసన్ (రదియల్లాహు అన్హు) తిరిగి వెళ్ళుటుకు ఒప్పుకోలేదు. అయినా హజ్రత్ ఉస్మాన్ (రదియల్లాహు అన్హు) అల్లాహ్‌పై ప్రమాణం చేసి ఇంటికి పోవలసిందేననీ వారిని కోరారు. చివరికి హజ్రత్ ఉస్మాన్ (రదియల్లాహు అన్హు) గారిపై దాడి జరిగినప్పుడు హజ్రత్ హసన్ (రదియల్లాహు అన్హు) గారు శత్రువులను అడ్డుకునే సమయంలో చేతికి గాయం కూడా అయ్యింది.



https://teluguislam.net

## హజ్రతే ఫాతిమా (రదియల్లాహు అన్హా) మరియు హసనైన్ (రదియల్లాహు అన్హుమా) విశిష్టత

హజ్రత్ ఉమ్మె సల్మా (రదియల్లాహు అన్హా) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) హజ్రత్ ఫాతిమాను పిలుపించారు. ఆమెతో గుసగుసలాడగా ఆమె ఏడ్వనా రంభించారు. తిరిగి ఆమెను పిలిచి చెవిలో ఏదో చెప్పగా ఆమె నవ్వనారంభించారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి మరణానంతరం మేము ఆమెతో ఏడ్వటానికి, నవ్వటానికి కారణమేమీ అని అడిగాము. తరువాత ఆమె ఇలా చెప్పారు: 'మొదటి సారి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) నాతో గుసగుసలాడి చెప్పింది. ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లం) చనిపోతారనే విషయం. కాబట్టి నేను ఏడ్చాను. తరువాత నా చెవిలో చెప్పింది. నీవు ప్రపంచ స్త్రీలకు సయ్యిదా(నాయకురాలు)వి, మర్యమ్ బిన్తె ఇమ్రాన్ (అలైహిస్సలామ్) గారికి తప్ప. అని అనగా నేను నవ్వాను'' (తిర్మిజీ).

హజ్రత్ మిస్వర్ బిన్ మఖ్రమా (రదియల్లాహు అన్హు) కథనం; ఒక రోజు హజ్రత్ అలీ(రదియల్లాహు అన్హు) అబూ జహల్ కూతురితో వివాహ సందేశం పంపించారు. ఆ విషయం హజ్రత్ ఫాతిమా (రదియల్లాహు అన్హు) గారికి తెలిసింది. ఆమె ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి వద్దకు వచ్చి: ''మీరు తమ కూతుర్ల విషయంలో కోపగించుకోరని ప్రజలు అనుకుంటున్నారు. ఇటు అలీ (గారిని చూడండి) అబూ జహల్ కూతురితో వివాహం చేసుకోవాలనుకుంటున్నారు'' అని అన్నారు.



https://teluguislam.net

తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు నిలబడి, **'ఖుత్బయే మసన్నూన'** చదివి అమ్మాబాద్! అని (హజ్రత్ అలీ గారిని ఉద్దేశించి) ఇలా అన్నారు: ''నేను అబుల్ ఆస్ బిన్ రబీఅ (రదియల్లాహు అన్హు) గారిని (నా కుమార్తెనిచ్చి) వివాహం చేసాను. ఆయన నాకు మాటనిచ్చారు మరియు నిజం చేసారు. నిశ్చయంగా ఫాతిమా (రదియల్లాహు అన్హా) నాలోని ఒక భాగము. మరియు ఆమెను బాధపెట్టటాన్ని నేను సహించను. **వల్లాహి!** రసూలుల్లాహ్ కూతురు మరియు అల్లాహ్ శత్రువు కూతురు ఒకే వ్యక్తి వద్ద ఉండలేరు'' అని అన్నారు. ఆ తరువాత హజ్రత్ అలీ (రదియల్లాహు అన్హు) గారు ఆమెతో వివాహ ఆలోచన వదిలేసారు. (బుఖారీ).

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఒక సారి హజ్రత్ అలీ (రదియల్లాహు అన్హు) గారితో: ''మూసా (అలైహిస్సలామ్) వద్ద హారూన్ (అలైహిస్సలామ్) పొందిన స్థానాన్ని నీవు నా దగ్గర పొందటాన్ని ఇష్టపడవా! నిశ్చయంగా నా తరువాత ఏ ప్రవక్త లేడు. అని అన్నారు.

(బుఖారీ:4416, ముస్లిం: 6370)

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తెలియజేసారు: ''అలియ్యున్ ఫిల్ జన్నహ్'' హజ్రత్ అలీ స్వర్గంలో ఉంటారు. (తిర్మిజీ:3747). హజ్రత్ హసన్ మరియు హజ్రత్ హుసైన్ (రదియల్లాహు అన్హు) స్వర్గంలో యువకులకు నాయకులుగా ఉంటారు. ఇద్దరికి మినహా ఈసా బిన్ మర్యమ్ (అలైహిస్సలామ్) మరియు యహ్యా బిన్ జకరియా (అలైహిస్సలామ్)

(తిర్మిజీ, ఇబ్ను మాజా).



https://teluguislam.net

హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రదియల్లాహు అన్హు) ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా తెలియజేసారు: ''వీరిద్దరు (హసన్,హుసైన్) నా పుత్రులు, నా కూతురు పుత్రులు, ఓ అల్లాహ్ నేను వీరిని ప్రేమిస్తున్నాను, ఓ అల్లాహ్ నీవు కూడా వీరిని ప్రేమించు, వీరిని ప్రేమించే వారిని కూడా నీవు ప్రేమించు.'' (తిర్మిజీ:3769).

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: ''ఎవరైతే నన్ను ప్రేమిస్తారో, వారు వీరిద్దరిని (హసన్,హుసైన్) తప్పక ప్రేమించాలి'' (నసాయియా, హాకిమ్, సిల్‌సిలతుస్ సహీహా:312).

## ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) సతీమణుల విశిష్టత

అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా తెలియజేసాడు:

﴿النَّبِيُّ أَوْلَى بِالْمُؤْمِنِينَ مِنْ أَنْفُسِهِمْ وَأَزْوَاجُهُ أُمَّهَاتُهُمْ﴾، [سورة الأحزاب: 6]

''దైవ ప్రవక్తకు విశ్వాసులపై స్వయంగా వారి ఆత్మలకన్నా ఎక్కువ హక్కు ఉంది. అతని భార్యలు విశ్వాసుల కొరకు తల్లులు.''

(సూరతుల్ అహ్‌జాబ్:6)

మరొక చోట అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

يَا نِسَاءَ النَّبِيِّ لَسْتُنَّ كَأَحَدٍ مِنَ النِّسَاءِ إِنِ اتَّقَيْتُنَّ فَلَا تَخْضَعْنَ بِالْقَوْلِ فَيَطْمَعَ الَّذِي فِي قَلْبِهِ مَرَضٌ وَقُلْنَ قَوْلًا مَعْرُوفًا (الاحزاب :32)

''ఓ ప్రవక్త సతీమణులారా! మీరు సాధారణ స్త్రీల వంటి వారు కారు. మీరు (అల్లాహ్‌కు) భయపడేవారే అయితే సుతిమెత్తని శైలిలో మాట్లాడకండి. దానివల్ల హృదయంలో (దురాలోచనా) రోగం ఉన్నవాడు ఆత్యాశకు పోవచ్చు. కనుక మాట్లాడితే ఉత్తమ రీతిలోనే మాట్లాడండి.''

(సూరతుల్ అహ్‌జాబ్:32).



https://teluguislam.net

హజ్రత్ అబూ హురైరా (రదియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారు: ''జిబ్రయీల్ (అలైహిస్సలామ్) ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)వద్దకు వచ్చి ఇలా ప్రవచించారు: ''ఓ అల్లాహ్ ప్రవక్తా! ఇదిగో ఖదీజా (రదియల్లాహు అన్హా) వస్తున్నారు. ఆమె చేతిలో ఒక గిన్నె ఉంది, దానిలో కూర మరియు అన్నం ఉంది. ఆమె మీ వద్దకు వచ్చిన తరువాత అల్లాహ్ మరియు నేను సలామ్ చెపుతున్నామనీ తెలుపండి. మరియు స్వర్గంలో ఆమె కొరకై ముత్యం కుటీరం ఉందనీ సువార్తనివ్వండి. అక్కడ ఎలాంటి అరుపులు కేకలు ఉండవు. మరియు ఎలాంటి అలసట కలగదు.'' (బుఖారీ ముస్లిం).

ఒక సారి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు సతీమణి హజ్రత్ హఫ్సా(రదియల్లాహు అన్హు) గారికి ఒక తలాఖ్ (ఒక సారి విడాకులు) ఇచ్చారు. అంతలో హజ్రత్ జిబ్రయీల్ (అలైహిస్సలామ్) వచ్చి ఇలా ఇన్నారు: ''యా ముహమ్మద్! మీరు హఫ్సాను వదులుకుంటారా? ఆమె అత్యధికంగా ఉపవాసాలు పాటించేవారు మరియు అత్యధికంగా నమాజులు చదివేవారు. మరియు ఆమె స్వర్గంలో కూడా మీకు భార్యగానే ఉంటారు'' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఆమెను తిరిగి భార్యగా తీసుకున్నారు.

(ఇబ్ను సఅద్, హాకిమ్, అల్ ఇర్వావుల్ గలీల్:7/158).

## అతిశయిల్లటం (హద్దు మీరి పొగడటం)

కొంతమంది ప్రజలు **'అహ్లెబైత్'** అభిమానులంటూ హద్దులు మీరారు. వారి పేరున అధర్మమైన అనేక కార్యాకలపాలు నిర్వహించి, పుణ్యమైన ఆచారాలుగా భావిస్తున్నారు. మరియు కొంత మంది ప్రజలు వారిని



https://teluguislam.net

హద్దుమీరి అతిశయిల్లటిస్తున్నారు. వారి పేర్లతో దర్గాలను నిర్మించుకొని ఆరాధనలు కూడా చేస్తున్నారు. కనుక ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అతిశయిల్లకండి. అంటూ ఇలా హెచ్చరించారు:

وَإِيَّاكُمْ وَالْغُلُوَّ فِي الدِّينِ فَإِنَّمَا أَهْلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ الْغُلُوُّ فِي الدِّينِ (أخرجه النسائي و البيهقي و أحمد ( 1 / 215 و 247 ) بسند صحيح ،صحيح ابن ماجة :3029 )

"జాగ్రత్తా! మీరు ధర్మం విషయంలో అతిశయిల్ల (హద్దుమీరి ప్రవర్తించ) కండి. నిశ్చయంగా మీకంటే ముందు జాతులు ధర్మం విషయంలో అతిశయిల్లటం వల్లనే నాశనమయ్యారు." (అహ్మద్, ఇబ్నుమాజా3029).

మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఇలా హెచ్చరించారు:

النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: لَا تُطْرُونِي كَمَا أَطْرَتْ النَّصَارَى ابْنَ مَرْيَمَ فَإِنَّمَا أَنَا عَبْدُهُ فَقُولُوا عَبْدُ اللَّهِ وَرَسُولُهُ . (رواه البخاري:3189)

"మీరు నన్ను పొగడటంలో హద్దు మీరకండీ, ఎలాగైతే క్రైస్తవులు మర్యమ్ కుమారుడగు ఈసా (అలైహిస్సలాం) గారి పట్ల హద్దుమీరి పొగడ్తల్లో ముంచారో! నిశ్చయంగా నేను అల్లాహ్ దాసుడను మాత్రమే. కనుక మీరు నన్ను అల్లాహ్ దాసుడు మరియు ఆయన ప్రవక్త అని మాత్రమే అనండి." (బుఖారీ: 3189).

హజ్రత్ అబూ హురైరా (రదియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

لَا تَجْعَلُوا بُيُوتَكُمْ قُبُورًا وَلَا تَجْعَلُوا قَبْرِي عِيدًا وَصَلُّوا عَلَيَّ فَإِنَّ صَلَاتَكُمْ تَبْلُغُنِي حَيْثُ كُنْتُمْ ( سنن أبي دارد :2042)

"మీ ఇండ్లను స్మశానవాటిక చేయకండి, నా సమాధిని మీరు (ప్రజలు) ఉత్సవ కేంద్రంగా చేయకండి. అయితే నా కొరకు దరూద్ దుఆ చేయండి, మీరు ఎక్కడ ఉన్నా మీ ప్రార్థన నాకు చేరుతుంది."

(అబూదావూద్: 2042).



https://teluguislam.net

హజ్రత్ ఆయిషా (రదియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తమ మరణ సమయాన ఇలా ప్రవచించారు:

لَعَنَ اللّٰهُ الْيَهُودَ وَالنَّصَارَى اتَّخَذُوا قُبُورَ أَنْبِيَائِهِمْ مَسَاجِدَ ( متفق عليه )

"అల్లాహ్ యూదుల్ని, క్రైస్తవుల్ని శపించాడు. వారు తమ ప్రవక్తల సమాధుల్ని సజ్దా (ఆరాధ్య) నిలయాలుగా చేసుకున్నారు."

(బుఖారీ, ముస్లిం).

కాని విచారకరమైన విషయం ఏమంటే!? ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇంత హెచ్చరించినప్పటికీ ముస్లిం సమాజం ఈ 'అతి'కి దూరంగా ఉండలేక పోయింది. హజ్రత్ హుసైన్ మరియు వారి కుటుంబీకుల షహాదత్ (మరణం) తరువాత అధర్మ పద్ధతిలో శోకాన్ని, దుఃఖాన్ని వెలబుచ్చడానికి సభలు నిర్వహిస్తున్నారు. మరియు 'అహ్లెబైత్' అభిమానులంమంటూ అధర్మరీతిలో అతిశయిల్లటిస్తున్నారు. దాని కారణంగా అనేక దుష్ట పోకడలు ముస్లిం సమాజంలో వ్యాపిస్తున్నాయి. కనుక ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: **"మీరు నా 'సున్నత్'**ను కచ్చితంగా పాటించండి, మరియు రుజూ మార్గంపై నడుచుకున్న **'ఖులఫాఉర్ రాషిదూన్'** మార్గాన్ని పాటించండి. అదే మార్గంపై స్థిరంగా ఉండండి. మరియు ధర్మంలో బిద్అత్ ఆచారాలకు పాల్పడకండి. నిశ్చయంగా ప్రతి బిద్అత్ మార్గ విహీనమైనది" (అబూదావూద్, తిర్మిజీ, ఇబ్నుమాజా,అహ్మద్).



https://teluguislam.net